

జిఎస్‌టి '2.0'పై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి ఎన్‌టిఆర్ సర్కిల్ వరకు బైక్, ట్రాక్టర్ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి 2.0 విధానాన్ని ప్రవేశపెట్టడం మధ్యతరగతి ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు జిఎస్‌టి విధానంపై అవగాహన కల్పిస్తూ బైక్, ట్రాక్టర్ రాలీని నిర్వహించారు. మోటార్ సైకిల్ షో రూమ్‌లో జిఎస్‌టి ద్వారా లబ్ధి పొందిన వారికి లక్కీ డిప్ ద్వారా గిఫ్ట్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవిఐ జె.అనిల్ కుమార్,జేస్పీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ యానాది పాల్గొన్నారు.

జనసైనికులకు 'పవన్' క్లాస్..!

జనసేన పార్టీలో కుమ్ములాటలు రాజధానికి చేరాయి..పార్టీ నేత వేములపాటి అజయ్‌కు వ్యతిరేకంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు. మీడియాతో మాట్లాడడంతో ఆపార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కుల్యాన్ సీరియస్ అయ్యారు... శనివారం విజయవాడలోని జనసేన రాష్ట్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.. ఏడు నియోజకవర్గాలకు చెందిన నాయకులతోపాటు, అజయ్‌కుమార్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు.. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగొద్దని, ఒక వేళ ఇష్టం లేకపోతే వెళ్లపోవచ్చునని హెచ్చరించినట్లు సమాచారం. నేతల మధ్య సమన్వయంతో రాలేదని తెలిసింది.. మళ్లీ పార్టీలోని విభేదాలు అలాగే ఉన్నట్లు సమాచారం.

- పార్టీకి నష్టం చేయొద్దని హెచ్చరిక
- ఇష్టం లేకపోతే వెళ్లిపోండి
- రాజధానిలో సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా జనసేన పార్టీలో విభేదాలు తారా స్థాయికి చేరాయి. ఎన్నికల తర్వాత పార్టీలో గ్రూపులు వీధిన పడ్డాయి. గునుకుల కిషోర్, సుజయ్ గ్రూపులుగా ప్రచారం సాగుతోంది. తొలి నుంచి ఆపార్టీకి పటిష్టమైన నాయకత్వం లేదు. కొద్దిపాటి క్యాడర్ ఉన్నప్పటికీ దానిని ముందుకు తీసుకెళ్లే నాయకులు కరువయ్యారు. తొలుత జనసేన పార్టీలో టోనీబాబు, అటు తరువాత మనుక్రాంత్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి పనిచేశారు. ఇప్పుడు ఇద్దరు నాయకులు మీడియాతో ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికల తరువాత నగరానికి చెందిన వేములపాటి అజయ్‌కుమార్ రంగంలోకి వచ్చారు. ఆయనకు మెగా కుటుంబానికి అత్యంత సన్నిహితులు, నాగబాబుకు స్నేహితులుగా ఉన్నప్పటికీ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీలోనూ కీలకంగా వ్యవహ రించారు. ప్రజారాజ్యం, జనసేన పార్టీలో రాష్ట్ర స్థాయి నాయకత్వంలోని ప్రముఖుల్లో ఒకరుగా ఉన్నారు. కమ్యూనిస్టు కుటుంబం అయినప్పటికీ మెగా కుటుంబంతో ఉన్న అనుబంధంతో వారితో కొనసా గుతున్నారు. ఎన్నికల్లో జనసేన విజయం సాధించిన తరువాత అజయ్‌కుమార్‌కు రాష్ట్రలో ఛైర్మన్ పదవి దక్కింది. అప్పటి నుంచి నెల్లూరుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నూనె మల్లికార్జునయాదవ్, కిషోర్ గ్రూపులు ఆయనకు సన్నిహితంగా ఉంటూ పార్టీ , ప్రభుత్వ కార్యక్రమంల్లో పాల్గొంటున్నారు. సుజయ్ గ్రూపు మాత్రం ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. ఇటీవల జనసేనకు చెందిన కొందరు నాయకులు నెల్లూరు నగరంలో సమావేశం ఏర్పాటు చేసి, ఆపార్టీలో ఉన్న విభేదాలు బయటపెట్టారు. అజయ్‌కుమార్‌ను టార్గెట్ చేస్తూ మాట్లాడారు. ఈ విషయం పెద్ద చర్చనీయాంశంగా మారింది.. నెల్లూరు జనసేనపార్టీలోని విభేదాలను చక్కబెట్టడానికి ఆపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శనివారం విజయవాడలోని ఆపార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఏడు నియోజకవర్గాలకు చెందిన నెల్లూరు నుంచి సుజయ్, ఆత్మకూరు శ్రీధర్, కావలి సుధాకర్, సూళ్లూరుపేట ప్రవీణ్, సర్వేపల్లి సురేష్, కోవూరు శ్రీనివాసులురెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ తోపాటు హరిప్రసాద్‌తో కలిసి పవన్‌కళ్యాణ్ ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ విషయంలో రోడ్డెక్కడం సరికాదని, పార్టీ ఇలానే నడుస్తుందని ఇష్టం లేకపోతే వెళ్లిపోవచ్చునని గట్టిగా చెప్పినట్లు తెలిసింది. పార్టీకి నష్టం చేయడం ఏమిటని మందలించినట్లు సమాచారం. అంతకు ముందు అజయ్‌కుమార్‌తోనూ ప్రత్యేకంగా మట్లాడినట్లు తెలిసింది. విషయం ఇంత దూరం ఎందుకు తెచ్చారని, ముందే సర్దుబాటు చేయాలని కదా ఇలా చేశారని అడిగినట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలా జరుగుతుందో అలానే పార్టీ నడుస్తుందని, ఇందులో ఏలాంటి మార్పు లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. నూతన జిల్లా కమిటీ ప్రస్తావన కాని, నేతల మధ్య సమన్వయం చేయకుండా కేవలం విడివిడిగా మాట్లాడి పంపినట్లు తెలిసింది. పార్టీకి సంబంధించి పూర్తి బాధ్యతలను అజయ్‌కుమార్ చూసుకోవాలని సూచన ప్రాయంగా చెప్పినట్లు సమాచారం.

జనసైనికులకు 'పవన్' క్లాస్..!

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

జెఎసి నేతల వెనకడుగు బాధాకరం

ప్రజాశక్తి-కోవూరు

విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న అన్యాయాలపై, వారి సమస్యల పరిష్కారానికి దాదాపు రెండేళ్లుగా పోరాటం కొనసాగుతున్నప్పటికీ యుజెఐయు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, ప్రధానకార్యదర్శి షేక్ జాకీర్ హుస్సేన్ లు తెలిపారు. కోవూరులో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు రెగ్యులరైజేషన్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కోవూరు విద్యుత్ డిఇ కార్యాలయం వద్ద సిఐటి యు పతాకావిష్కరణ జరిగింది. అనంతరం వారు మాట్లాడారు విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని, వారికి తగిన బెనిఫిట్స్ పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ, వార్షిక సెలవులు, ఇతర సౌకర్యాలు అందిస్తామని ప్రభుత్వం పలుమార్లు హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఒక్కటి అమలు కాలేదన్నారు. "దాదాపు రెండు సంవత్సరాలుగా మా హక్కుల కోసం మేము నిరంతరం పోరాడుతున్నాం. కానీ ప్రభుత్వం మాత్రం మాట తప్పుతోంది. మేనేజ్మెంట్లు కూడా కార్మికులను బెదిరింపులతో మౌనం పాటించేలా చేస్తున్నారు" పేర్కొన్నారు.మనం అందరం కలసి పోరాడుతూ వచ్చిన సమయంలో జేఎసి నాయకులు ప్రభుత్వ ఒత్తిడి, మేనేజ్మెంట్ బెదిరింపులకు భయపడి వెనక్కి తగ్గడం ఎంతో బాధాకరమన్నారు. వారు కాస్త ధైర్యంగా నిలబడి ఉంటే, ఈరోజు మన సమస్యల్లో చాలా పరిష్కా రం దిశగా వెళ్లేవి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

గత పోరాటాల ద్వారా సాధించిన విజయాలు గుర్తు

గతంలో విద్యుత్ కార్మిక సంఘాల నిరంతర పోరాటాల ఫలితంగా వందలాది మంది కార్మికులు రెగ్యులర్ అయ్యారని గుర్తు చేశారు.7114 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో 714 మందిని రెగ్యులర్ చేయించగలిగామంటే అది పోరాట శక్తి వల్లే సాధ్యమైందన్నారు. అలా మనం సమరశీలా నిలబడితే కార్మికులను రెగ్యులర్ చేయించడంలో మనం వెనకడుగు వేయాల్సిన అవసరం లేదన్నారు.గతంలో వామపక్షాలకు చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మన సమస్యలను గట్టిగా లేవనెత్తారు. విద్యుత్ కార్మికుల హక్కుల కోసం అసెంబ్లీని స్తంభింపజేశారు. అలాంటి నాయకత్వమే మళ్లీ మనకు కావాలి. చర్చలలో నేను కూడా పాల్గొన్నాను. 16 మంది కార్మికులు నిరాహార దీక్ష చేసి, ప్రాణాలను పణంగా పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. అలాంటి పోరాటమే ఫలితాలు తెస్తుంది అని వివరించారు.ప్రభుత్వం మోసపూరిత ధోరణి కొనసాగిస్తే, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించనున్నామని ఆయన హెచ్చరించారు. అన్ని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఒకే వేదికపై వచ్చి తమ హక్కుల కోసం మళ్లీ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.మన పోరాటం న్యాయం కోసం అది పూర్తయ్యే వరకు వెనుకడుగు వేయం అని సూరిబాబు స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న యుజెఐయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుగ్గిరాల సూరిబాబు, షేక్ జాకీర్ హుస్సేన్

పార్టీ పరువు తీస్తారా..?

కోటంరెడ్డి, పట్టాభిలకు మందలింపు - మరోసారి ఇలా చేయొద్దని హెచ్చరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రేషన్ బియ్యం మాఫియా విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. మంత్రి నారాయణను ఈ విషయమై వివరణ అడిగినట్లు తెలిసింది. నగరంలో పార్టీ నేతలను కంట్రోల్ చేయలేకపోతున్నారా ? అని సున్నితంగా మందలించినట్లు సమాచారం. టిడిపి నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి రేషన్ మాఫియాకు డాన్‌గా వ్యవహరిస్తున్నారని, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇటీవల పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి విమర్శించారు. ఈ విషయం మీడియాలో రావడంతో నెల్లూరు జిల్లాలోని పార్టీనేతల మధ్య విభేదాలు బయటకొచ్చాయి. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి తాడేపల్లిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలో ఆపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఇద్దరు నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. రేషన్ బియ్యం విషయంలో పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించారని, ఇలా బహిరంగంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి, పార్టీ పరువు తీస్తారా అని కోటంరెడ్డిని మందలించినట్లు తెలిసింది. మరోసారి జిల్లా పార్టీ అధ్యక్షుడికి చెప్పి మీడియా సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎవరికి వచ్చినట్లు వారు మాట్లాడవద్దని చెప్పినట్లు సమాచారం. రేషన్ బియ్యం విషయం పై పట్టాభిరామిరెడ్డిని ప్రశ్నించగా, తనకు ఏమీ తెలియదని, అంతా ప్రచారమని చెప్పినట్లు తెలిసింది. తమకు అంతా తెలుసునని, పార్టీ వద్ద సమాచారం ఉందని, పార్టీకి నష్టం చేసే విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హెచ్చరించినట్లు సమాచారం. సుమారు గంటపాటు ఇరువురు నేతలతో మాట్లాడారు. రేషన్ అక్రమ రవాణా విషయంలో పార్టీకి నష్టం జరిగే విషయం మాట్లాడిన నాయకులు, ఆ బియ్యం ఎవరు చేస్తున్నారు. ఎక్కడికి వెళు తున్నాయి అనే విషయాలను పెద్దగా పట్టించుకోదనే విమర్శలున్నాయి.

కోటంరెడ్డి, పట్టాభితో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు, అబ్దుల్ అజీజ్

గిరిజన కాలనీలో తాగునీటి ఇక్కట్లు

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ పరిధిలో గల ఇందిరానగర్ కాలనీ ధర్మారెడ్డి సంఘం గిరిజన కాలనీలో మూడు రోజుల తాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు ఇబ్బందులకు గురవుతున్నారని యానాది సంఘాల మహాకూటమి నెల్లూరు జిల్లా కోశాధికారి కత్తి.బాల కోటయ్య పేర్కొన్నారు. ఈ కాలనీవాసులకు త్రాగునీరు వాడుకోవడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు వారి ఇబ్బందులను పరిగణంలోకి తీసుకుని ఇంట్లో వాడుకునే నీళ్లు, ప్రతిరోజు వచ్చే విధంగా చూసి త్రాగునీరు ప్రతిరోజు రెండు ట్యాంకర్లు చొప్పున ఉచిత మంచినీటి సదుపాయం ధర్మారెడ్డి గిరిజన కాలనీకి ట్యాంకర్ ద్వారా సప్లై చేయాలని అధికారులను కోరుకుంటున్నాము.

'మాలకొండ' ఆదాయం రూ. 11.67 లక్షలు

-వలేటివారిపాలెం :మాలకొండలోనిమాల్యాద్రి లక్ష్మీనసింహస్వామి ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. రూ.11,67,412 ఆదాయ లభించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ ఎస్. చంద్రశేఖర్ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదాయం వివిధ మార్గాల ద్వారా లభించినట్లు ఆయన వెల్లడించారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక జి.ఎన్.టి రోడ్డులో పర్యటించారు. నగర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని ప్రధాన డ్రైయిన్ కాలువలలో వరద నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు,వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెకుముకి పరీక్ష

ప్రజాశక్తి-కందుకూరు :ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక నిర్వహించే "చెకుముకి టాలెంట్ టెస్ట్ "శనివారం కందుకూరు ప్రాంతం లోని వివిధ పాఠ శాలలో విజయవంతంగా నిర్వహించారు. 20పాఠశాలలో 600మంది ప్రతిభవంతులై న విద్యార్థులు ఈ పరీక్ష లో పాల్గొన్నారు.ప్రతి పాఠశాలలోను ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు ప్రశ్నపత్రాలు విడుదల చేశారు .8, 9,10వ తరగతులలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు నవంబర్ 1న మండల స్థాయిలో జరిగే పరీక్షకు హాజరవుతారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా నాయకులు జి వి మాల్యాద్రి, టివివి కృష్ణ కుమార్ ,జె. నరసింగరావ పర్యవేక్షించారు.

విద్యార్థులకు గ్లాసులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం అడవిరాజుపాలెంలో పిగిలి మనోహరం టీచర్ ఆధ్వర్యంలో గుండ్లపల్లి శివాజీ సకారంతో కాపులూరి వరలక్ష్మీ, ,గవినిశెట్టి రాజా ఇన్‌ఛార్జి హెచ్ఎం అధ్యక్షతన శనివారం పాఠశాలలో 200 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు బహూకరించారు. అడవి రాజుపాలెం గ్రామానికి చెందిన గుండ్లపల్లి వెంకటేశ్వర్లు (మాజీ సర్పంచ్) జ్ఞాపకార్థం వారి కుమార్తె బత్తల సుశీలమ్మ అల్లుడు, కొండలరావు జెడ్‌పిహెచ్ పాఠశాల, అడవి రాజుపాలెం ఎఎపి పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు భోజనం చేయడానికి ప్లేట్లు , రాగి జావా తాగడానికి గ్లాసులు అందించారు. జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గ్రుండ్లపల్లి శివాజీ, వెంకటేశ్వర్లు కుమార గుండ్లపల్లి రామ్ బ్రహ్మం, గుండ్లపల్లి సుబ్బారావు, మద్దసాని శ్రీనివాసులు, బొజ్జ వేణు పాల్గొన్నారు అడవి రాజుపాలెం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల సిబ్బంది సుధాకర్ కే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..!

పలుచోట్ల 'స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

పర్యావరణహితం కోసం రాష్ట్ర పభుత్వం ప్రతినెలా 3వ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పలు ప్రాంతాల్లో పర్యావరణహిత అవగాహన సైకిల్ ర్యాలీలు, మొక్కలు నాటే కార్యక్రమాలను శనివారం చేపట్టారు. అందులో భాగంగా ఎస్‌పి బంగ్లా నుంచి బట్వాడి పాలెం కూడలి వరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతత్వంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాలు కమిషనర్ పాల్గొని మొక్కలను నాటి సంరక్షించే చర్యలు తీసుకున్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు ఉన్నారు.

ప్రజాశక్తి -సైదాపురం :స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర లో భాగంగా శనివారం మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు హై స్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైదాపురం మండలం ఎంపిడిఒ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలను నిరంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. హెచ్ఎం శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శశి ఇంద్రాణి, ఏవో మురళీకష్ణ ఉన్నారు.

వలేటివారిపాలెం :విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపీడీఓ శంకర్రావు తెలిపారు. మండలంలోని చుండి ఎంపిపీ స్కూల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివాన్ కార్యక్రమంలో భాగంగా అధికారులు చుండిలో రాలి నిర్వహించారు. స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామ సచివాలయం ను ఎంపీడీఓ శంకరరావు తనిఖీ చేశారు. ఎంపిడిఒ శంకర్రావు మాట్లాడారు. డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు : పట్టణంలో "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర" కార్యక్రమం జరిగింది. టి ఆర్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ దగ్గర నుంచి ఆర్టీసీ డిపో వరకు భారీ సైకిల్ ర్యాలీ చేపట్టారు. టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఎంఎల్‌ఏ ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశి మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష, టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కాలేజీ అధ్యాపకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మరియు వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, బి.జె.పి. నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, బి.జె.పి. నాయకులు వరప్రసాద్, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నెల్లూరులో..

కందుకూరులో..

లక్ష్మీనాయుడు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని దారకానిపాడులో లక్ష్మీ నాయుడు ను హత్య చేయడం బాధా కరమని, ఆ కుటుంబానికి కాపు కుటుంబ సభ్యులుఅండగా ఉంటారని మాజీ ఎంఎల్ఎలు ఆమంచి కష్ణ మోహన్, తోట త్రిమూర్తులు హామీ ఇచ్చారు. శనివారం వారు బాధిత లక్ష్మీనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వారం రోజులలోపు బాధిత కుటుంబాన్ని పరామర్శించా లన్నారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని నిలబడితే దానికి మేము కట్టుబడి ఉంటామన్నారు. పవన్ కళ్యాణ్ మీదకు తమకు నమ్మకం ఉందనాన్రు. ఈ హత్య విషయంలో ఏ విధమైన రాజకీయ కోణం చూడొద్దన్నారు. కుటుంబానికి జరిగిన నష్టానికి న్యాయం చేయాలని కోరారు. నిందితులను కఠినంగా శిక్షించా లన్నారు. వారి వెంట పలు వురు కాపు నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న కాపు నాయకులు ఆమంచి, త్రిమూర్తులు

రామచంద్ర యాదవ్ పరామర్శ

ఉలవపాడు : గుడ్లూరు మండలంలోని దార కాని పాడు గ్రామానికి చెందిన ఇటీవల లక్ష్మీనాయుడు హత్యకు గురయ్యాడు. ఆ ఘటనలో గాయపడి గుం టూరు గుంటూరు హాస్పిటల్ చికిత్స పొందుతున్న యువకులను శనివారం భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షు రామచంద్ర యాదవ్ పరామర్శించారు. హత్యకు గురి అయి నటువంటి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించినట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధితులను పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకోవాలని శ్రీనివాసులు పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు.

రూ. 25 లక్షల పరిహారం అందజేయాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు మండలంలోని దారకానిపాడుకు చెందిన తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి రూ. 25 లక్షల పరిహారం అందజేయాలని సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. శనివారం ఆ కమిటీ నాయకులు ఇక్కడ మాట్లాడారు. లక్ష్మీనాయుడును దసరా పండుగ రోజున అత్యంత దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కేసులో నిందితులను కాకర్ల హరిచంద్ర ప్రసాద్, ఇదర నిందితనుల శిక్షించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. మృతుడు లక్ష్మీనాయుడు భార్య, ఇద్దరు పసిపాపలు ఉన్నార న్నారు. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల నగదుతోపాటు ఐదు ఎకరాలు వ్యవసాయ భూమి, భార్యకి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకపోతే తమ పార్టీ ఆందోళన చేస్తుందని సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు సీనియర్ సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య సిపిఎం కార్యదర్శిలు కొట్టే వెంకయ్య జి మల్లికార్జున తెలిపారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సామాజికవర్గాలకు ఆపాదించొద్దు..

ప్రజాశక్తి-కందుకూరు

దారకానిపాడులో ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన గొడవలను కులాలకు, పార్టీలకు అంటకట్టడం మంచి పద్ధతి కాదని శనివారం కందుకూరులో కాపు నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో తిరుమల శెట్టి లక్ష్మయ్య నాయుడు, కాకర్ల ప్రసాద్ మధ్య జరిగిన గొడవలను కొందరు వ్యక్తులు కాపు, కమ్మ సామాజిక వర్గాల గొడవగా చిత్రీకరించడాన్ని వారు తప్పుపట్టారు. తిరుమల శెట్టి లక్ష్మయ్య నాయుడుని కాకర్ల ప్రసాద్ అతి దారుణంగా చంపడాన్ని వారి ఖండించారు. ఈ కేసు విషయంలో కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు పోలీస్ అధికారులతో మాట్లాడి కఠినమైన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోమని చెప్పడం జరిగిందన్నారు. లక్ష్మీనాయుడు ను హత్య చేసిన కాకర్ల ప్రసాద్ కి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఈ కేసు విషయంలో అన్ని చర్యలు తీసుకున్నారని పరామర్శ పేరుతో వైసిపి నాయకులు రహస్య జెండాను ఈ సంఘటన అడ్డం పెట్టుకొని అమలు చేయాలని చూస్తున్నారని చెప్పారు. కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు బాధ్యత కుటుంబానికి అండగా ఉంటానని లక్ష్మీనాయుడు భార్యకి అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారని చెప్పారు.కాపు సంఘం నాయకులు దండే శ్రీనివాసరావు, మద్దిశెట్టి మనోహర్ ,జి శ్రీనివాసులు, పి కళ్యాణ్, మేడా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

'ప్రకాశం'లో సెమినార్

ప్రజాశక్తి -కందుకూరు :ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల సైబర్ శాఖ రెండో, మూడో సంవత్సరం విద్యార్థుల కోసం స్వయంచాలక వాహన భద్రతపై గ్యాన్‌ల ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సాంకేతిక అవగాహన పెంపొందించడమే కాక, పరిశ్ర మలలోని తాజా మార్పులు, సవాళ్లను అర్థం చేసుకోవడానికి వేదికగా నిలిచింది. కార్యక్రమాన్ని సైబర్ శాఖ హెచ్ఒడి డాక్టర్ కె. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కళాశాల పూర్వ విద్యార్థిని నిర్వహించారు. సి.హెచ్. సమ్యుక్త సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సమగ్రాభివద్ధికి కట్టుబడి ఉందని, పూర్వ విద్యార్థులు తమ అను భవాలను పంచడం ద్వారా ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తు న్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కళాశాల నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇంకా డాక్టర్ సి.హెచ్. రవి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, కె. సుబ్బా రెడ్డి మాట్లాడారు.



'ఆక్స్‌ఫర్డ్'లో దీపావళి వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డులో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో శనివారం ముందస్తుగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. బాల బాలికలు సంప్రదాయ దుస్తులతో ప్రాంగణ మంతా అలరించారు. ముందస్తుగా లక్ష్మీదేవి పూజించి నిర్వహించి ఆనందోత్సాహాలతో బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి..బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడారు. నరకాసుర వధ జరిగినట్లుగా సమాజంలో ఉన్న చెడును నిర్మూలించడం కోసం అందరూ నడుం కట్టాలని తెలిపారు. ఇంకా విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాలభాస్కరరావు మాట్లాడారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

బాలికా సంరక్షణ దినోత్సవం

కందుకూరు : కందుకూరు సెక్టార్ లోని సూపర్ వైజర్ షకీలా బేగం సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు పట్టణం లోని ఉప్పుచెరువు వద్దనున్న ఉర్దూ స్కూల్లో "ఆడపిల్లను. పుట్టనిద్దాం " "ఆడపిల్లను. రక్షిద్దాం" "ఆడ పిల్లను చదివిద్దాం" అనే నినాదంతో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. సిఆర్‌పి నాగుర్ షరీఫ్ మాట్లాడారు. స్కూల్ టీచర్స్ హబీబ్ నారాయణమ్మ ఫర్హాన అంగన్వాడీ కార్యకర్తలు కేశవకుమారి శ్రీదేవి షాహిన గుల్జార్ కరీమ గుల్జార్ జయ కుమారి దివ్య జరీనా ధనలక్ష్మి సుశీల పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం:మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలోని జంపాలవారిపాలెం దగ్గర ఉన్న కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఏవి రాధాదేవి మాట్లా డుతూ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. విద్య ద్వారానే అన్నిటికీ పరిష్కారం దొరుకు తుందని తెలియజేశారు. బాల్య వివాహాలను అరికట్టినప్పుడే ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు తగ్గుముఖం పడతాయని అన్నారు. ముఖ్య ంగా బాలికలు చట్టపరమైన హక్కులు, సమాజంలో గౌరవం వంటి అంశాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, కష్ణకుమారి, గౌతమి,కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు

కందుకూరులో..

దీపావళిని ఆరోగ్యంగా జరుపుకోవాలి : జెవివి

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు తనకార్యాలయంలో మాట్లాడుతూ దీపావళి పండుగను 'ఆనందంగా- ఆరోగ్యంగా' జరుపుకోవడంతో పాటు, పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. సాధారణ టపాకాయల్లో ఉండే రసాయనాలు, ఆరోగ్యం, పర్యావరణం రెండింటికి హానికరమన్నారు. టపాకాయలు నుండి వెలువడే నైట్రోజన్ అక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు ఊపిరి తిత్తులను దెబ్బతీసి ఆస్తమా, బ్రాంకైటీస్ వంటి శ్వాసకోశ వ్యాధులను కలుగజేస్తాయని తెలియజేశారు. ప్లాస్టిక్ దీపాలకు బదులుగా మట్టి ప్రమిదలతో దీపాలతో పర్యావరణాన్ని కాపాడాన్నారు.

దీపావళి సంతోషంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ప్రజలు దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఎస్ఐ నరేష్ కోరుకున్నారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా టపాసులు దుకాణాలు పెట్టాలనుకుంటే లైసెన్స్ తప్పనిసరి అని లైసెన్స్ లేకుండా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పు అని నాసిరకమైన తపాస్సులను అమ్మరాదన్నారు.

అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని ఆంధ్రా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఆత్మకూరు డివిజన్ పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు, అన్ని కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు, వసతి గృహాల సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌లకు సంబంధించిన విద్యార్థుల సిక్స్ స్టెప్ వెరిఫికేషన్, జాయింట్ అకౌంట్‌ల వెరిఫికేషన్ గురించిన సమావేశానికి జిల్లా నోడల్ అధికారిణి, జిల్లా సంక్షేమ, సాధికారతా అధికారిణి కె.శోభారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ఎఎస్‌డబ్ల్యూ ఒ బ్రహ్మానందం, అన్నీ కాలేజీల ప్రిన్సిపాల్స్, వెల్ఫేర్ ఆఫీసర్లు హాజరయ్యారు.

ట్రాఫిక్ ఇక్కట్లు..

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని జలదంకి తిమ్మసముద్రం రోడ్డుమార్గంలో శనివారం ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ మార్గంలోని టెంకంవారి పాలెం, గోపన్నపాలెం గ్రామాల మధ్య ఉన్న శ్రీ గురు రాఘవేంద్ర రైస్‌మిల్ ఎదురుగా డోజర్ తరలించే లారీ రోడ్డుకు అడ్డంగా కూరుకుపోయింది. దాంతో వాహనాల రాకపోకలకు మధ్యాహ్న నుండి సాయంత్రం వరకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా రోడ్డు మార్జిన్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని ప్రజలు వాహనచోదకులు అధికారులను కోరుతున్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ నివాసి పోలీస్ కానిస్టేబుల్ అయిన షేక్.బాబుల్-రమీజా దంపతులు వారి కుమార్తె చిన్నారి షేక్.సాదియా పుట్టినరోజు సందర్భంగా శనివారం సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలో నిరుపేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు షేక్.బాబుల్ - రమీజ దంపతులు మరియు వారి కుమార్తె చిన్నారి సాదియా, సంస్థ అధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

సమావేశాలతో విజ్ఞానం పెరగాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : క్లస్టర్ సముదాయ సమావేశాలు విజ్ఞాన భాండాగారాలుగా తయారు కావాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం గడ్డంవారిపల్లి క్లస్టర్ సముదాయ సమావేశాలను సందర్శించారు. అందులో భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను పరిశీలించారు. అనంతరం క్లస్టర్ సముదాయ సమావేశంలో పాల్గొని క్లస్టర్ సముదాయ సమావేశంలో చాలా పాఠశాలలోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం వల్ల తమతమ బోధన నైపుణ్యాలను సామర్థ్యాలను పాలుపంచుకోవడంలో బోధనోపకరణాలు తయారీ విధానం, సులభరీతిలో బోధన ఏ విధంగా చేయాలనే సామర్థ్యాలను నైపుణ్యాలను ఒకరికొకరు వివరించుకోవడం వల్ల క్లస్టర్ సముదాయ సమావేశాలు విజ్ఞాన భాండాగారాలుగా తయారవుతాయని తెలిపారు. సమావేశంలో క్లస్టర్ సముదాయ ప్రధానోపాధ్యాయులు చైర్మన్ మాలకొండయ్య పాల్గొన్నారు.

ఎస్.వి. దాబా ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని రియన్స్ స్మార్ట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.వి.దాబాను కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దాబాను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని భోజనప్రియులకు అందించి, వ్యాపారాభివృద్ధి చెందాలని ఆ దాబా యాజమాన్యాన్ని కోరారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరారు.

ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు

ప్రజాశక్తి-కొడవలూరు : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి కొడవలూరు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మండలంలోని గుండాలమ్మపాలెం, నాయుడుపాలెం, కొడవలూరు రెవెన్యూ పరిధిలోని రైతులు శనివారం తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డికి తమ పొలాల్లోకి డొంక బాట విషయమై అర్జీని సమర్పించారు. ఈ విషయమై ఇటీవల కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆదేశాలతో రైతులందరి తరఫున అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో రైతులు, తుమ్మల ప్రవీణ్ కుమార్, రవీంద్ర, సూరి సామేలు, సూరి. వినోద్ కలివేటి హరినాధ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఒగ్గు శ్రీనివాసులు, దస్తగిరి, రాచగిరి సీనయ్య రైతులు పాల్గొన్నారు.

విజయ డెయిరీలో సందర్శన

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని పీఆర్ఎస్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఒకేషనల్ కోర్సులో భాగంగా శనివారం ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ విజిట్లు వెంకటేశ్వరపురంలోని విజయ డెయిరీలో చేపట్టారు. ఈ సందర్భంగా డెయిరీలో ఉన్న వివిధ శాఖల అధికారులు పాలు ఏ విధంగా తీసుకుంటారు. వాటిని ఏ విధంగా కూలింగ్ చేస్తారు. అనంతరం వాటిని ఏ విధంగా ప్యాకింగ్ చేస్తారు అనే అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు డెయిరీ చైర్మన్ సూచనల మేరకు డెయిరీ ఎండీ, తదితరులు వారికి స్వీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఒకేషనల్ ట్రైనర్ సురేష్, పిడి శ్యామ్ ఉన్నారు.

పల్లంరెడ్డి మృతి తీరని లోటు

ప్రజాశక్తి-ముత్తుకూరు : పొట్టెంపాడు మాజీ సర్పంచ్ పల్లం రెడ్డి జనార్దన్ రెడ్డి సతీమణి పల్లం రెడ్డి విజిత రెడ్డి(58) శనివారం మృతి చెందారు. రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి గ్రామానికి విచ్చేసి నివాస గృహంలో పల్లం రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోదరి సమానురాలైన పల్లం రెడ్డి విజిత మృతి తీరని లోటు అని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులున్నారు.

సులభ పద్ధతిలో పాఠాలు బోధించాలి

ప్రజాశక్తి-కోవూరు : విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే పాఠ్యాంశాలను సులభంగా అర్ధం చేసుకునేలా బోధన పద్ధతులు అవలంభించాలంటూ ఎస్ఎస్ఎ ఎపిఒ. సుధీర్‌బాబు సూచించారు. శనివారం ఆయన మండలంలోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పడుగుపాడు రామానాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలను ఆకస్మికంగా పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి, డాక్టర్ అలీ, సోఫియా కిరణ్మయి, డైట్ సీనియర్ ఉపన్యాసకులు రాధారాణి, ఏ.ఎస్.ఏ. ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జి.ఎస్.టి.పై అవగాహన

ప్రజాశక్తి-కావలి : కావలిలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం కావలి రవాణా శాఖ ఆధ్వర్యంలో ముసునూరులోని స్వరాజ్ షోరూమ్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనాల కొనుగోలులో జిఎస్‌టి తగ్గింపు విధానాన్ని లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా స్వరాజ్ షోరూమ్ దగ్గర నుంచి ఐకాన్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆటోల మునీరత్ పచ్చ జెండా ఊపి, ప్రారంభించారు. అనంతరం కావలి పట్టణంలోని బజాజ్, హీరో, హెూండా, స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్‌లలో ఏర్పాటు చేసిన జిఎస్‌టి స్టాల్స్‌ను కావలి ఆర్‌టిఓ మురళీధర్, మోటార్ వెహికల్స్ ఇన్స్‌పెక్టర్ సందీప్ రావు, జె.సి.టి.ఒ. జ్యోతి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ శనివారం తనిఖీ చేశారు.

ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-జలదంకి : దీపావళి బాణాసంచా విక్రయించేవారు పోలీస్ ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎస్‌ఐ లతీఫున్నీసా హెచ్చరించారు. శనివారం ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఉత్తర్వుల మేరకు, కావలి డిఎస్‌పి శ్రీధర్ ఆదేశాల మేరకు టపాసులు విక్రయాలు అనుమతులు పొందిన వారు మాత్రమే విక్రయించాలని సూచించారు. టపాసులు విక్రయించే చోట పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పోలీసులు పలు నిబంధనలు విధించారన్నారు. ఎలాంటి ప్రమాదాలకు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎస్‌పి, డిఎస్‌పి ఆధ్వర్యంలో కొన్ని ఆంక్షలు విధించినట్లు తెలిపారు. కాబట్టి అమ్మకందారులు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు.

పంటకాలువలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని పంట కాలువలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని, చెరువులకు పూడిక తీత కార్యక్రమం, రైతులకు పంట సాగుబడికి నీటి విడుదల తేదిలపై వివరణ ఇవ్వాలని ఎపి రైతు సంఘం, కౌలు రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు ఇరిగేషన్ శాఖ ఎస్ఇని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంటలు సాగుబడి చేసుకొనేందుకు అనుకూలంగా జిల్లా అధికారులుకల్పించాలన్నారు. అందులో భాగంగా పంట కాలువలకు పూడికతీత కార్యక్రమాలు పూర్తి చేయాలన్నారు. రైతులు నారుమడులు వేసిన అనంతరం ఈ కార్యక్రమాలు చేయడం వల్ల రైతుకు నష్టం చేకూరుతుందన్నారు. ముఖ్యంగా నెల్లూరు రూరల్‌లోని సౌత్‌మోపూరు దగ్గర 30వ కిలోమీటరు పరిధిలో కాలువ పలుమార్లు మరమ్మతులకు గురైందన్నారు. తాత్కాలికంగా మరమ్మతులు చేస్తున్నారే తప్ప.. శాశ్వతంగా పరిష్కారం చూపడం లేదన్నారు. రైతులు పంట సాగుకు సంబంధించి నీరు విడుదలకు సంబంధించిన తేదీలు ముందుగా ప్రకటించాలన్నారు. ఈ సమస్యలకు ఇరిగేషన్ శాఖ అధికారులు పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం సీనియర్ నాయకులు చండ్ర రాజగోపాల్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం, రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూడిపర్తి జనార్ధన్, తుళ్లూరు.గోపాల్, కోశాధికారి జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ శాఖ ఎస్ఇకి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘాల నాయకులు

చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

యంగ్ సైంటిస్టులను తయారు చేయడమే చెకుముకి సైన్స్ సంబరాల లక్ష్యమని జెవివి సీనియర్ నాయకులు షేక్.సంధాని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాలస్థాయి సైన్స్ సంబరాలకు సంబంధించిన ప్రశ్నాపత్రాల ఆవిష్కరణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు వెస్ట్ స్కూల్లో నిర్వహించారు. ఈ చెకుముకి ప్రశ్నాపత్రాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు వెస్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫయాజుద్దీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంధాని మాట్లాడుతూ పాఠశాల దశనుండి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పరిసరాల అవగాహన పెంపొందిస్తూ మూఢనమ్మకాలను అపోహలను తొలగిస్తూ యంగ్ సైంటిస్టులను తయారు చేయడమే చెకుముకి సైన్స్ సంబరాల లక్ష్యమన్నారు. ఈ పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో మండలంలోని 12 ప్రభుత్వ, 9ప్రయివేటు, 2 గురుకుల పాఠశాలలో కలిపి మొత్తం 23 ఉన్నత పాఠశాలలకు సంబంధించిన 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పాఠశాల స్థాయి పరీక్షలో ప్రతి పాఠశాలలో 8, 9, 10 తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులు ముగ్గురు ఒక జట్టుగా నవంబర్ 1వ తేదీన మండల స్థాయిలో జరగబోవు చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పార్లపల్లి సుధాకర్ రావు, పాఠశాల హెడ్మాస్టర్ ఎస్‌కె. ఫయాజ్, పెంచలయ్య, మహబూబ్ బాషా, పాఠశాల ఉపాధ్యాయులు, జెవివి కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి సీనియర్ నాయకులు ఎస్‌కె సంధాని

ప్రజలు అప్రమత్తం..

- ఇళ్లల్లోకి మురుగు నీరు కథనంపై స్పందన

ప్రజాశక్తి-బిట్రగుంట

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశాన్ని మండల అధ్యక్షురాలు మేకల సుజాత అధ్యక్షతన శనివారం నిర్వహించారు. విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట గ్రామంలో ఇళ్లల్లోకి మురుగునీరు చేరుతుందని, సర్పంచ్ గంధారి మంజుల సమావేశంలో తెలిపారు. స్పందించిన ఆర్ డబ్ల్యు ఎస్ ఎఇ విశ్వనాథరావు పేట పంచాయతీ కార్యదర్శి జ్యాల్లయ్యతో కలిసి ఇబ్రహీంపేటలోని మురుగునీరు కాలువను పరిశీలించారు. ఇబ్రహీంపేటలోని రహదారి పక్కన ఉన్న టి దుకాణాలు, పెట్రోల్ బంకు, ఐటిఐ కాలేజీ, మఠం వద్ద మురికి కాలువలో చేరి ఉన్న మట్టిని తొలగించి మురుగు నీరు ముందుకు పారేలా చూస్తామని తెలిపారు. సమావేశంలో నాగులవరం వ్యవసాయ కమిటీ సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్టోబర్ 28వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి కావలి ఎంఎల్‌ఏ కావ్య కృష్ణారెడ్డి సహకారంతో చెంచులక్ష్మి పురంలో ఏర్పాటు చేశారు, అక్టోబర్ 17న 71, ట్రక్ షీట్ ఆన్లైన్ చేశామని, 12,883.6 క్వింటాల ధాన్యంను రైతుల వద్ద నుండి కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన 24గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులను జమ అయ్యాయని, రైతులకు ఎకరాకు మూడు కట్టలు బొప్పన యూరియా ఉన్నాయని ఎంఎల్‌ఏ సహకారంతో మూడు విడతలుగా అందిస్తామని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎఇ జడ రాయ్, అగ్రికల్చర్ ఎఒ, పంచాయతీరాజ్ ఎఇ, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ, ఎంపిడిఒ ఎజే నందారాజ్, అన్నిశాఖల అధికారులు, సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న శ్రీకాంత్ యాదవ్

టిడిపి నేత శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలను వరికుంటపాడులోని సొసైటీ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో శనివారం కేకును కట్ ఘనంగా నిర్వహించారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ చండ్ర మధుసూదన్ రావు, జెడ్‌పిటిసి రావిళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి పోక మహేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, యూనిట్ ఇన్‌ఛార్జి నాదెండ్ల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, మాజీ సర్పంచ్ ఆంధ్రా బాల గురువారెడ్డి, ఆంధ్రా శివరామిరెడ్డి, లింగం మాలకొండయ్య, ఆరికొండ వెంకటరత్నం, కామేపల్లి శ్రీనివాసులు, గుర్రం కొండలరావు, చంచల బొజ్జయ్య, టిడిపి, జనసేన పార్టీల నాయకులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

జిఎస్‌టి 2.0తో ప్రజలకు భారీ ఊరట

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిగించిన జిఎస్‌టి వెసులుబాటు వల్ల తగ్గిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట కలిగిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో జిఎస్‌టి సంస్కరణల వల్ల కలిగిన ప్రయోజనాలు ప్రజలకు వివరించేందుకు జిఎస్‌టి, రవాణా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీని మంత్రి ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గతంలో జిఎస్‌టి ప్రవేశపెట్టేముందు అధ్యయనం చేసేందుకు ఆర్థికశాఖ మంత్రిగా రాష్ట్రంలోని పలువురు ఆర్థిక శాఖ మంత్రులతో తాను కూడా పలు దేశాల్లో పర్యటించినట్లు మంత్రి ఆనం గుర్తు చేశారు. అక్కడ జిఎస్‌టి అమలు తీరును పరిశీలించిన అనంతరం మనదేశంలో జిఎస్‌టిని ప్రవేశపెట్టినట్లు ఆనం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జిఎస్‌టి 2.0తో అన్ని వర్గాలకు మేలు చేకూరిందన్నారు. తొలుత జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ చందర్ జిఎస్‌టి ప్రయోజనాలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. అనంతరం పట్టణంలోని ట్రాక్టర్లు, స్కూటర్ షోరూమ్‌లను మంత్రి ఆనం సందర్శించారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల ధరలు తగ్గిన వాహనాల వివరాలను షోరూమ్ యజమానులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించు కుని శనివారం ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు. సమాజసేవలో పోలీసులు తమ వంతు పాత్ర పోషించడం సంతోషకరమన్నారు. అనంతరం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన సభలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 111మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ.85.50 లక్షలు విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదారంగా ఆర్థికసాయం అందించి అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు రెండు జతల దుస్తులు, సామగ్రి గల కిట్లను మంత్రి పంపిణీ చేశారు. 125 మంది మున్సిపల్ వర్కర్లకు రూ.6 లక్షల విలువైన కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, ఆర్‌డిఒ పావని, కమిషనర్ గంగాప్రసాద్, తహశీల్దార్ పద్మజా కుమారి, డిఎస్‌పి వేణుగోపాల్, సిఐలు గంగాధర్, వేమారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న మంత్రి ఆనం

దాతలకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

దాతల సహకారంతో అందంగా రూపుదిద్దుకున్న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జె.మాధవ రావు, ఉపాధ్యాయులు దాతలకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి పాఠశాలకు వేదిక చుట్టూ సరస్వతీ దేవి ప్రాంగణం మొత్తం 3వేల చదరపు అడుగులు 1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థి బృందం 2500 చదరపు అడుగుల వైశాల్యంలో రూ.1,70,000 విలువైన పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేశారు. ఈ ప్రాంగణాన్ని ప్రధానోపాధ్యాయులు జె.మాధవరావు చేతుల మీదుగా ప్రారంభించి పాఠశాలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దాతలు కృష్ణారెడ్డి పల్లె అంగన్‌వాడీ టీచర్ కాకు రమాదేవి పాఠశాల లైబ్రరీకి రూ.8వేలు విలువైన రెండు ఐరన్ ర్యాక్‌లను బహూకరించారు. అదేవిధంగా కృష్ణారెడ్డి పల్లి కాకు రవి రూ.10 వేలు విలువైన ఒక ఐరన్ బీరువాను, బండి ప్రసాద్ పాఠశాలకు రూ.30వేలు విలువైన మైక్‌సెట్‌ను బహూకరించారు. అనంతరం పాఠశాలకు అన్ని వసతులు కల్పిస్తూ పాఠశాలను అందంగా తీర్చిదిద్దేందుకు వసతులను కల్పించిన దాతలందరిని ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిధుల దుర్వినియోగం అవాస్తవం

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు ప్రజల అవసరం మేరకే వినియోగించామని సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య తెలియజేశారు. పిఎం తాగునీటి పైపులైన్ మరమ్మతులు, రోటరీ బోర్లు ఏర్పాటు నూతన మోటార్ల పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు తాగునీరందించామన్నారు. వీధిలైట్లు, మురికి కాలువల్లో మట్టి తొలగింపు, శానిటైజేషన్ కోసం బ్లీచింగ్, మంత్రి సోమశిల ప్రాజెక్ట్ పర్యటన సందర్భంగా నిబంధనల మేరకే నిధులు చేశామన్నారు. ఏడాదిపాటు నిధులు లేకపోవడంతో అప్పులు చేసి పైన పేర్కొన్న పనులు చేపట్టామని, నిధులు మంజూరైన తర్వాత అప్పులు చెల్లించామన్నారు. పంచాయతీ నిధులు దుర్వినియోగమయ్యాయని వైసిపి నాయకులు పసలేని ఆరోపణలు చేయడం తగదన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ పెంచలయ్య

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న గ్రహీత, గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ 9వ 10వ తరగతుల విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను అవాజ్ కమిటీ నిర్వహించి పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయబ్ రసూల్, ఫరీద్ భాషా, కాకు రవికుమార్, బండి రాజా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృక్ష సంపదను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-కావలి

సమాజంలో విరివిగా చెట్లను పెంచి వృక్ష సంపదను కాపాడుకోవాలని లోక్ అదాలత్ సభ్యులు మాలకొండా రెడ్డి తెలిపారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వెంగళరావు నగర్‌లోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తదుపరి పరిసరాలను శుభ్రంచేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ నరేంద్ర శ్యాం సుధాకర్ అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర

ప్రజాశక్తి-కోవూరు

తిరుమల కు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు ఆతిథ్య సత్కారం అందిస్తూ జొన్నవాడ శ్రీ కామాక్షి తాయి దేవస్థానం చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి తన భక్తి భావాన్ని మరోసారి చాటుకున్నారు. బాలాయపల్లి మండలం, పుట్టమరాజు కండ్రిగ వద్ద పాదయాత్రికులకు పళ్లు, ఫలాలు అందజేసి వారితో సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుమూరు అశోక్ రెడ్డి మాట్లాడుతూ "తిరుమల శ్రీవారి పాదయాత్ర అనేది విశ్వాసయాత్ర. ఈ కష్టసుఖాల్లో నడిచే భక్తులకు అండగా ఉండడం, వారికి ఆత్మీయతను పంచుకోవడం నా భాగ్యం" అని తెలిపారు.

పలుచోట్ల 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'

ప్రజాశక్తి-కావలి : "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవంలో భాగంగా "క్లీన్ ఎయిర్ (వాయు కాలుష్య నివాహణ, ఆరోగ్యంపై అవగాహన ప్రచారం" పై కార్యక్రమంను ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి పురపాక సంఘ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలో అన్ని వార్డులలో క్లీన్ ఎయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మున్సిపల్ మేనేజర్ ఫణి కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయిరామ్, అసిస్టెంట్ ఇంజనీర్లు షైనీ, వినోద్, శానిటరీఇన్‌స్పెక్టర్లు నాగేశ్వరరావు, బషీర్, పురపాలక సంఘం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కావలిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : పర్యావరణాన్ని రక్షించుకునేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపిడిఒ బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రోడ్డు రవాణా శాఖ అధికారి కరుణాకర్, ఇఒపిఆర్‌డి కరిముల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఇంటికో మొక్క నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు రామచంద్రాపురం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్మన్ పఠాన్ నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు కత్తి శ్రీదేవి, కత్తి నాగరాజు, ఏఈ వెంకటేష్, పూజిత, మెప్మా సీఈవో నర్మద, గ్రామ టిడిపి నాయకులు కత్తి పెంచలయ్య, రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమం మూడో శనివారంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కలిగిరి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, కాలుష్య రహిత వాహనాలు (సైకిల్, ఎలక్ట్రికల్ వాహనాలు) నడపటం, సోలార్ పలకలు వాడటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ప్రత్యూష, మండల స్థాయి అధికారులు, కలిగిరి సర్పంచ్ రాగి దివ్య, నాయకులు బి.కృష్ణారెడ్డి, బి.రామారావు, వై.సతీష్, వెంగప నాయుడు, సిహెచ్.సుబ్బారెడ్డి, కె.మహేష్, జిల్లా పరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి రవిచంద్ర, సచివాలయ సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : వాతావరణ కాలుష్యం, ఆరోగ్య పరిరక్షణకు ప్రజలు సైకిల్ వాడకంపై దృష్టి పెట్టాలని డాక్టర్ పి. రమణయ్య అన్నారు. కోవూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ మాసం దీన్-క్లీన్ ఎయిర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులచే సైకిల్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ విజయ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సీనియర్ వార్డు సభ్యులు అశోక్ కుమార్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు సులోచన, సునీత, విద్యార్థులు ఉన్నారు.

ఇసుక తరలింపులో ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఇసుకకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకపై ఇప్పటికే ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పాటించి ఇసుకను తోలుకోవాలని, ఎవరూ కూడా అక్రమ ఇసుక రవాణా చేయకూడదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇసుక ఎవరికైతే అవసరమో వారు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలని, రిజిస్టర్ చేసిన పత్రాలను ట్రాక్టర్ డ్రైవర్లకు ఇచ్చి పంపాలని సూచించారు. పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ఇసుక తరలింపు విషయంలో జిల్లా అధికారుల దష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు నడుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. డిప్యూటీ తహశీల్దార్ బషీర్, ట్రాక్టర్ల యజమానులు, తదితరులున్నారు.

సేంద్రియ ఎరువులతో నేలకు పోషకాలు

ప్రజాశక్తి-మర్రిపాడు :

వానపాముల ఎరువు రైతులు తమ పొలాలలో తప్పనిసరిగా ఉపయోగించాల్సిన ఉత్తమమైన సేంద్రియ ఎరువు ఇది రసాయనిక ఎరువులకు ధీటుగా పనిచేస్తూ, నేలకు ముఖ్య పోషకాలను సమృద్ధిగా అందించి, భూసారాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని కెవికె సమన్వయ కర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి అన్నారు. ఈ ఎరువు వాడటం వల్ల నేల గుల్లబారి, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుందని, ఫలితంగా నీటితడుల అవసరం తగ్గుతుందన్నారు. అంతేకాక, మొక్కలకు పురుగులను, తెగుళ్లను తట్టుకునే శక్తినిచ్చి, రసాయన మందుల ఖర్చును తగ్గిస్తుందన్నారు. వానపాముల ఎరువు వాడకం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన, అధిక దిగుబడిని సాధించవచ్చని అదే సమయంలో తమ భూమి ఆరోగ్యాన్ని దీర్ఘకాలికంగా పరిరక్షించుకోవచ్చన్నారు. ఈ నేపథ్యంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరులో ఆర్యా పథకం ద్వారా గ్రామీణ యువత, రైతుల కోసం నిర్వహించిన వానపాముల ఎరువు తయారీపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు. శిక్షణలో పాల్గొన్న గ్రామీణ యువత, రైతులు, సేంద్రీయ ఎరువుల తయారీపై సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానాన్ని పొంది, తమపంట ఖర్చులను తగ్గించుకోవడానికి, అదనపు ఆదాయం పొందడానికి ఇది ఎంతో దోహదపడుతుందన్నారు.

ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీపావళి ప్రాముఖ్యతను ఆ పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రమణారెడ్డి, దొరస్వామిరెడ్డి తదితరులు విద్యార్థిని విద్యార్థులకు దీపావళి ప్రాముఖ్యతను, తెలియజేసి అనంతరం వివిధ రకాల వేషధారణతో నాటికను ప్రదర్శించి దీపావళి ప్రాముఖ్యతను తెలియజేశారు. పాఠశాల సిబ్బంది, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని శ్రీకొలను ప్రాథమిక పాఠశాలను జిల్లా డైట్ సీనియర్ అధ్యాపకులు ఎల్.నటరాజన్ మూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ యందు. సి, డి గ్రేడ్ విద్యార్థుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. మధ్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ మీటింగ్‌లో హాజరై ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలల వారిగా విద్యార్థుల ప్రగతి, ఎఫ్.ఎల్.ఎన్, టరల్ తరగతుల గురించి చర్చించారు.

బాల్య వివాహాలను నివారించాలి

ప్రజాశక్తి-కోవూరు : బాల్య వివాహాలు చేయడం వలన వచ్చే నష్టాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా దృష్టి సారిస్తే మంచి ఫలితాలు వస్తాయని కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అన్నారు. కోవూరులోని పీఆర్ఎస్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఉమా, ప్రమీల, సుమిత్ర, తదితరులున్నారు.

దుకాణదారులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల ప్రజలు దీపావళి పండుగను అత్యంత జాగ్రత్తలతో జరుపుకోవాలని తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ కోరారు. పర్యావరణానికి హాని కలిగించే టపాకాయలను వినియోగించకుండా పండుగరోజు ఉదయం 8గంటలు నుండి రాత్రి 10గంటల వరకు గ్రీన్ టపాకాయలను వినియోగించాలన్నారు. పర్యావరణానికి హానికలిగించే టపాసులు అమ్మరాదని, గ్రామానికి వెలుపల బహిరంగ ప్రదేశంలో దుకాణానికి దుకాణానికి మధ్య 10 అడుగుల దూరం ఉండాలన్నారు. దుకాణదారులు టపాసులను 18నుండి 20వ తేదీవరకు అమ్మాలని, నిబంధనలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

శ్రీ మహారాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) :: కందుకూరు వారి కోర్టులో

ఈ.పి. నెం. 91/2021

ఓ.ఎస్. నెం. 280/2019

బిట్వీన్

దగ్గ గురుమూర్తి అలియాస్ ఎర్రబ్బయ్య - డి.హెచ్.ఆర్.

వర్సెస్

సామా శ్రీనివాసరావు అలియాస్ శ్రీనివాసులు - జె.డి.ఆర్.

టు,

సామా శ్రీనివాసరావు, అలియాస్ శ్రీనివాసులు, తండ్రి సత్తెయ్య హిందువు, వయస్సు 50 సంవత్సరములు, ఆర్.ఎం.పి. వైద్యులు, అన్నెబోయినపల్లి గ్రామం. లింగసముద్రం మండలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు వ్యవహారములో మీరు రెస్పాండెంట్లు అయి వున్నారు. పిటిషనర్ పై కోర్టులో మీపై **ఈ.పి. నెం.91/2021. ఓ.ఎస్. నెం. 280 / 2019** ఎగ్జిక్యూషన్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. పై కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీకు జారీ కానందువలన శ్రీ పైకోర్టువారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీచేయమని కోరుచూ పై కేసును **తేది : 23-10-2025**నకు వాయిదా వేసివున్నారు. కావున మీరు **తే : 23-10-2025ది ఉదయం 10.30 నిముషములకు** పై కోర్టు నందు స్వయముగా మీరు గానీ, లేక మీ తరపు న్యాయవాదిని కానీ హాజరుపడి, పై పిటిషన్లో మీరు తెలుపుకొనవలసిన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 23-10-2025

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వల్లేరి నాగరాజు (ఎ.పి. 1034 / 2007)
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది, గుడ్లూరు
గుడ్లూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
మొబైల్ నెంబర్ : 9908403140